# 'రచన' రజతోత్సవ సంవత్సర సందర్భంగా రచనాభిమానులకు చిరు (ఖరీదైన) కానుక!

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత 'రచన' సంచికలు చూసి నొచ్చుకుని, 'ఎందుకండీ ఇలా పడేశారు?' అనడిగేరు.

'సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను' అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

'వాటి ఖరీదు అంత కాదండీ' అంటే, 'పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!' అని రిటార్ట్ ఇచ్చేరు.

'అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన 'బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు' అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను' అని అనడంతో, ఆయన, 'భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!' అన్నారు.

'స్వచ్ఛ భారత్', 'స్వచ్ఛ హైదరాబాద్' సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తుండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత 'రచన' సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ ప్రకటన!

✪ 10 సాదా సంచికలూ + 2 ప్రత్యేక సంచికలూ రు. 1000/- కి అందజేయగలం.

✪ ఈ అవకాశం దీపావళి, 2016 వరకు మాత్రమే!

✪ ఈ పన్నెండు సంచికలూ వరుస క్రమంలో ఉండవు. కిచిడీ సంచికల సెట్‌లన్నమాట!

✪ 'రచన' చందాదారులు, ఉజ్జాయింపుగా, ఏ సంవత్సరం నుంచి 'రచన' తెప్పించుకుంటున్నారో తెలియజేస్తే ఆ తర్వాతి పాత సంచికలు పంపకుండా ఉండడానికి వీలవుతుంది.

✪ ఒకరు ఒకసారి ఒక సెట్ తెప్పించుకున్న తర్వాత మరో సెట్ కావాలనుకున్నప్పుడు, వారు ఇంతకు ముందు అందుకున్న 12 సంచికల వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి. లేదంటే అందుకున్న సంచికలే మళ్లీ అందుకునే ప్రమాదముంది.

✪ ఒకేసారి నాలుగైదు సెట్‌లు అందుకోదలచిన వారు అందుకు సరిపడినన్ని 'వేలు' పంపాల్సి ఉంటుంది.

✪ అభ్యర్థన అందిన వారంలోగా 10 + 2 సంచికలు రిజిష్టర్డు పోస్టులో పంపబడతాయి.

✪ ఈ సందర్భంగా మరిన్ని వివరాలు కావాలనుకున్న వారు ఫోన్(040- 2707 1500)లో సంప్రదించగలరు.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"**
payable at "Hyderabad" and sent to :
1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

సంపుటి : 16
సంచిక : 2
మే : 2016

రచన ఇంటింటిపత్రిక

288

పేజీలు : 100
వెల : ` 30/-

ముఖచిత్రం :: 'నను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లి....' :: చిత్రకారుడు : బాపు (2008)

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

'ఋస్మరణీయం'

పేజీలు : 2, 93 - 99

## సీరియల్ రచనలు

హాలో... లక్షణా!
- వసుంధర 11

అనూహ్య పెళ్ళి
- సలీం 55

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత -
కరుణాకర్ రేఖాచిత్రం 7

పజిలింగ్ పజిల్ - 288
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం
- వసుంధర 37

## కథలు

కథాపీఠం కథ ...
పరిష్కారం
- భమిడిపాటి గౌరీశంకర్ 24

అమ్మలగన్నయమ్మ - జి.యస్. లక్ష్మి 32

గమనం - టి.యస్.ఎ. కృష్ణమూర్తి 42

కథాపీఠం కథ ...
బాడీ సర్వీసింగ్ - గండికోట వారిజ 64

అత్తారింటికి దారేది?
- వాలి హిరణ్మయీదేవి 70

గోరింటాకు - గోంగూర పచ్చడి
- యస్. వివేకానంద 78

అనువాద కథ ... : ఇన్ఫర్మేషన్ ప్లీజ్!
ఆంగ్లం : పాల్ విలియర్డ్స్
తెలుగు : రజనీ సుబ్రహ్మణ్యం 82

వచ్చే సంచికలో కథకులు ..........

ఎలక్ట్రాన్ : డి. విద్యేశ్వరి : పాలపర్తి జ్యోతిష్మతి : కెమేరా
విజయకుమార్ : ఎన్.ఎమ్. రాజేశ్వరి తదితరులు

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**'రచన' కార్యాలయం**

**చిరునామా**

1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

*సంపాదకుడు*

**వై. వి. యస్. ఆర్. యస్. తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

# ముగ్గురు కేంద్ర మంత్రులు.. 4 లక్షల టిఫిన్ బిల్లు

- **బెంగళూరు విమానాశ్రయంలో వీవీఐపీల పేరుతో స్వాహా**
- **సదానంద గౌడ ఫిర్యాదుతో వెలుగులోకి...**

బెంగళూరు, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కర్ణాటకకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు కేంద్ర మంత్రులు అనంతకుమార్, డి.వి.సదానందగౌడ, ఎం.వెంకయ్యనాయుడు బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో లక్షల రూపాయలకొద్దీ టీని సేవించారట! బర్గర్‌లు, పిజ్జాలతో పండగ చేసుకున్నారట!! ఇది ఎవరో నోటిమాటగా చెప్పింది కాదు. వీవీఐపీలకు అతిథి సత్కారం పేరిట బిల్లులతో సహా ఈ వివరాలున్నాయి. దిమ్మతిరిగేలా ఉన్న ఈ బిల్లులు చూసిన కేంద్ర న్యాయశాఖ మంత్రి డీవీ సదానంద గౌడ.. దీనిపై సమగ్ర విచారణ జరపాల్సిందిగా కోరుతూ కర్ణాటక సీఎస్ అరవింద జాదవ్‌కు లేఖ రాశారు. ప్రొటోకాల్ నియమాల ప్రకారం కేంద్ర మంత్రులు, ఎంపీలకు మర్యాదపూర్వకంగా ఉపాహారం వంటి సదుపాయాలు కల్పిస్తారు. అయితే వెంకయ్య, అనంతకుమార్, సదానంద ఏనాడూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోలేదు. మరి అలాంటప్పుడు ఏకంగా రూ.4 లక్షల బిల్లు ఎలా వచ్చిందో అర్థం కాక అవాక్కయినసదానంద కూపీ లాగే యత్నంలో ఉన్నారు.

*'మా యింటికి వస్తూ మాకేం తెస్తావ్? మీ యింటికి వస్తే మాకే మిస్తావ్?'* అన్న నానుడి పిల్లికి బిచ్చం పెట్టని పిసినార్ల గురించి వాడుకలో ఉంది.

మన మధ్య ఉన్న సామాన్య పిసినార్ల గురించి ప్రక్కన పెడితే, మన రాజకీయ నాయకవరేణ్యులు పిల్లికి బిచ్చం పెట్టని పిసినార్లు కానే కారు! మీదుమిక్కిలి దాతృత్వగుణం పుణికి పుచ్చుకున్న ఆధునిక కర్ణులు. కర్ణుడు తన సహజ కవచకుండలాలను సైతం దాన మిచ్చిన వాడు. మన నాయకులు మాత్రం తమ స్వీయ సంపాదన నుంచి ఒక్క పైసా కూడా ఖర్చు చేయరుగాక చేయరు. వారు ప్రజా నాయకులు కాబట్టి 'ప్రజల సొమ్ము'ను మాత్రమే నిస్సిగ్గుగా ఖర్చు చేస్తూ ఉంటారు.

మరో నాయకుని సందర్శించడానికి వెళ్లినప్పుడూ, మరో నాయకుడు తనని సందర్శించడానికి వచ్చినప్పుడూ పూల గుత్తులూ, దేవుని ప్రసాదాలూ, పట్టు శాలువాలూ, జ్ఞాపికలూ అందిస్తూ ఉంటారు.

పైన ఉదహరించిన నానుడికి ఇది సరిగ్గా విరుద్ధం! ఏదో మొదటిసారి ఐతే పోనీ పాపం అనుకోవచ్చు ... కానీ ఇది నిరంతరం సాగే గంగా ప్రవాహ ప్రక్రియ!

బడా నాయకుల ప్రమేయం లేకుండానే వారి పేరిట చిల్లర దేవుళ్ల చిలక్కొట్టుడుకు ఒక మంచి ఉదాహరణ – 4 లక్షల టిఫెన్ బిల్లు! వెలుగులోకి రానివి మరెన్నో!

లెక్కలు రానివాడు సైతం గుణించుకుంటే మన దేశ నాయకులు ఈ 'మర్యాద' క్రియకు చేసే ఖర్చు కనీసం కొన్ని వందల లక్షలకు పైనే అని నిర్ధారణకు రాక తప్పదు. అదంతా బూడిదలో పోసిన ప్రజా ధనమే! ఈ 'మర్యాద'ను మన నాయకులు మంట గలిపితే 'ప్రజా పన్ను ధనం' కొన్ని ప్రజాహిత సమస్యల పరిష్కారానికైనా అక్కరకొస్తుందిగదాన్నది సామాన్యుడి సణుగుడు!

**288**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

# “మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???”

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే ‘రచన’ సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును ‘రచన’ భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**‘రచన’ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ‘రచన’ను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట ‘రచన’ అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వాతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

- **Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

288 (మే, 2016) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!

విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి ‘మోపెడు’తో సరిపెట్టుకోదు - ‘విమాన’ మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ ‘ఐడి’లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– సంపాదకుడు

# కిరణ్ ప్రభ చిటారుకొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి)

## చిరునామా చెప్పని నువ్వు

రేఖాచిత్రం



జాబిలి చేతికందదు,
వెండి వెన్నెల మనసుని కవ్విస్తుంది
ఇంద్రధనుస్సు మనతో రాదు,
సప్తవర్ణాలూ కనులుముందు నర్తిస్తాయి
చిలిపిగాలి కెరటాలు కనిపించవు,
పిల్లనగ్రోవిలో దూరి మోహనరాగాలౌతాయి!
చిరునామా చెప్పని నువ్వు
నాకెప్పుడూ కనిపించవు
నీ జ్ఞాపకాలతో మాత్రం
వెన్నెల వెలుగులు పంచుతావు,
చీకటి తెరలూ దించుతావు,
ఇంద్రధనుసు చూపిస్తావు,
పిచ్చి గీతలలో బంధిస్తావు,
మోహనరాగం వినిపిస్తావు,
ఒంటరిగీతమూ ఆలపిస్తావు...!!

*(సెప్టెంబర్, 1985)*

కొద్ది నెలలలో ప్రారంభం!

అప్రకటిత నవల

రచన

క్రొవ్విడి లక్ష్మన్న

త్వరలో ప్రారంభం!

బీనాదేవి

సరికొత్త

సీరియల్ నవల

మనస్సాక్షి

# ఉత్తర రచన

ఎ.జి.కృష్ణమూర్తిగారు ఇంక లేరని తెలిసి చాలా బాధగా ఉంది. వారిని ఒక్కసారైనా పలకరించాలని అనుకుంటూనే ఉన్నాను కానీ అర్థం కాని సంకోచాలు...!

వారి గురించి చదివేను, వారి రచనలు 'రచన' మాస పత్రికలో చదివేను.

అంతేకాదు, ఇటీవల నేను చేసివచ్చిన వాయవ్య భారత దేశ యాత్ర గురించి విజయవాడ ఆకాశవాణి వారి కోసం ఒక వ్యాసం రాస్తూ, ఆ ప్రాంతంలో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మన ఎజికెగారి గురించి ప్రస్తావించాను. అది వారికి తెలియజెయ్యాలని చాలాసార్లు అనుకున్నాను. కానీ చెయ్యనేలేదు. ఇక ఎప్పటికీ చెయ్యలేను అని తెలిసినప్పుడు చాలా చాలా బాధగా ఉంది.

*– ఎన్. అనూరాధ (విజయవాడ)*

'రచన' ఏప్రిల్ సంచికలో డా శివరామక్రిష్ణయ్యగారిపై కవన శర్మగారి వ్యాసం తెలియని విషయాలను చాలా తెలిపింది.

నవ్వుకు చిరునామా ఆయన రూపమే!

ఆయన మాటల్లోని తొందరా చాలా విలువైన నవ్వులనే పూయిం చింది.

'చరాణదాసి' సినిమాలోననుకొంటా నీళ్ళ కాగు సీనూ చాలా బాగా పండింది.

ఆయన ఇంటిపేరు కూచిభొట్ల అని ఈ వ్యాసం వలననే తెలిసింది. వీటికి మించి ఆయన డాక్టర్ వేషాలు ఇన్షర్ట్, పాంటు, భారీ కాయం, పాంటుకు తోకలు బుజాల పైనుండి ఉండటం చూసి పాంటులో కుక్కిన వడ్ల బస్తాలా అనిపించే వారు. శివరామక్రిష్ణయ్య మార్కు హాస్యం చాలాకాలం తెలుగు సినిమాకు ఆరోగ్యమైన హాస్యాన్నే అందించింది.

మద్రాస్ షినాయ్ నగర్‌లో మా అక్కయ్యా వాళ్ళు ఉండే వాళ్ళు. అక్కడికి వెళ్లినప్పుడల్లా ఏమీ తోచక లోకల్ ట్రెయిన్ ఎక్కి అది ఎంతదూరం వెడితే అక్కడిదాకా వెళ్లి తిరిగి వచ్చే వాడిని. అలా చేస్తున్నప్పుడొకటి రెండుసార్లు శివరామ క్రిష్ణయ్యగారిని ట్రెయిన్‌లో నుండే చూశాను.

మద్రాస్‌లో లోకల్ ట్రెయిన్ ఎక్కి వెళ్లినప్పుడు అది ఆయన 'ఇంటి మీద నుంచే' – సారీ – ఇంటి ప్రక్క నుంచే వెళ్ళగా వాకిట్లో పడక కుర్చీలో ఆ భారీ కాయంతో కూచుని ఉండటం ఒకసారి, మరోసారి అదే వాకిట్లో విస్తళ్ళు కుడుతూ రెండుసార్లు చూశాను. ఏ సంవత్సరమో, ఆ లోకల్ ఎటు నుండి ఎటు వెళ్లిందో కూడా గుర్తులో లేదు. బహుశా కోడంబాక్కం నుండి వెళ్ళే ట్రెయిన్ అని లీలగా జ్ఞాపకం.

ఆయన డాక్టర్‌గా కూడా మంచి ప్రసిద్ధులని విన్నాను.

జ్ఞాపకాల పాతరను త్రవ్వితీసిన కవన శర్మగారు అభినందనీయులు!

*– గబ్బిట దుర్గాప్రసాద్ (ఉయ్యూరు)*

2016 ఏప్రిల్ సంచికలో, నిన్న గబా గబా చదివిన వాటి గురించి క్లుప్తంగా వ్రాయాలని ప్రయత్నం. ఒకటి వాసిష్ఠ కథ బాపుగారి బొమ్మలతో. దాదాపు 50 సంవత్స రాల క్రితం కథ అయినప్పటికీ ఈ రోజున చాలమంది భార్యాభర్తలకి సరిగ్గా వర్తిస్తుంది. ఎవరి దారి వారిదే కాకుండా సంసారంలో ఒక కేంద్రం వుండాలని, దానికి ఇరుపక్షాలూ సమన్వయంతో కృషి చెయ్యాలని చాలా చక్కగా తెలియచెప్పబడింది. భాష చదువు కోవటానికి చాలా రోజుల తరువాత హాయిగా, చిన్నప్పటి తెలుగు పాఠ్యపుస్తకం చదివి నట్టు అనిపించింది. బాపుగారి బొమ్మల గురించి వేరే చెప్ప నవసరంలేదుగా!

ఇక రెండోది. నా చిన్నతనంలో మా ఇంట్లో '*ఉయ్యాల జంపాల ఊగ రావయ్య*' అనే పాట గ్రామఫోన్ రికార్డు చాలాసార్లు విన్నాను. ఒకసారి మా బామ్మతో (ఆవిడ భానుమతిగారి విసినకర్ర) '*చక్రపాణి*' సినిమాకి వెడితే అందులో 'బా' 'బా' అంటూ నాగేస్రావుతో నటించినతను నన్ను ఆకర్షించాడు. ఆ తరువాత చాలా సంవత్సరాలకి చూసిన ఇంకో నాగేస్రావు సినిమా '*అర్థాంగి*'లో మళ్ళీ కనపడ్డాడు, ఇంకో విచిత్ర వేషంలో. మా బామ్మ ఆయన పేరు డా॥ శివరామకృష్ణయ్య అని చెప్పినట్టు గుర్తుకొచ్చింది. ఎక్కువ సినిమాలు చూడకపోయినా ఎందుకో ఆ విగ్రహం ఇప్పటికీ నా కిష్టం. ఆయన నటన చాల సహజంగా, సుళు వుగా అనిపించేది. ఈ వ్యక్తిని మా గురువుగారు (ఈయనిది, నాది ఆంధ్రా యూనివర్సిటీ పట్టాలు. ఆయన 'వ్యంగ్య కవనాలు' నాకు మార్గదర్శకాలు. మా బామ్మ తమ్ముడికి ఈయన పిహెచ్.డి., గురువు. రెండు ఉగాదుల ముందు మా ఇంట్లో భోజనం చేసారు సతీ సమేతంగా) పరిచయం చెయ్యటం చాలా సంతోషం వేసింది.

*– రామకళ్యాణ్ అయ్యగారి (తిరుచురాపల్లి)*

సాధారణంగా ఎన్నికయిన కథలకూ 'సాధారణ ప్రతిఫలాన్ని' అందించే ప్రయత్నం మంచిది కదా! ఆలోచించండి.

కేటాయించిన సమయానికి, పోస్టేజ్‌కి, పేపరు, పెన్నుల ఖర్చుకి తక్కువేమీ కాదు కదా! పెద్దలు, మీరే ఆలోచించాలి, అందర్నీ దృష్టిలో పెట్టుకొని.

*– వాలి హిరణ్మయీదేవి (హైదరాబాదు)*

*(కేవలం వ్యాపార దృక్పథంతో నడిచే పత్రికలకు మాత్రమే మీ కథలు పంపడం ఒక మార్గం. వారు పంపే సాధారణ ప్రతిఫలం కూడా మీకయిన ఖర్చులకు సరితూగదనిపిస్తే మరో మార్గముంది. ఆన్‌లైన్‌లో నడపబడుతున్న పత్రికలకు పంపడం. దానికి కూడా సమయం, కంప్యూటర్, విద్యుత్తు ఖర్చులుంటా యనుకుంటే మీరే ఒక పత్రిక నడిపి రచయితలందరూ 'తృప్తి చెందే'లా 'ప్రతిఫలం' చెల్లించడం అన్నది భేషైన పని!*

*మరో మార్గం స్ఫురించడంలేదు మరి! – సం॥)*

# మనలో మనిషి



## యఱ్ఱగుడిపాటి వరద రావు

(అను)

## వై.వి.రావ్

**మా** అమ్మా నాన్నా కెనడా నుంచి తిరిగి వచ్చారు. అయితే మా నాన్న, కెనడా వెళ్లి అక్కడి చలికి 40% గుండెని పోగొట్టుకుని వచ్చారు. అందుకని బెంగళూరులో నేను ఉంటున్న మేడ వదిలి నేల మట్టానికి ఉన్న ఇంటి కోసం వెదుకుతూ, మల్లేశ్వరంలో 17-ఎ అడ్డ రస్తాలో 8వ ముఖ్య రస్తాని ఆనుకుని ఉన్న, కడుతున్న, కొత్త ఇంటి దగ్గర ఆగాను. అక్కడ గోచి పోసిన తెల్ల పంచె మీద పొడుగు చేతుల తెల్ల చొక్కా వేసుకున్న ఒక చాలా అందమైన ఆయన, మేస్త్రీకి సూచనలిస్తూ కనిపించాడు.

అది 1966 ఆగష్టు నెల.

"ఈ ఇల్లు మీదేనా?" అని, అడిగితే ఆయన, "అవును" అని చెప్పాడు.

"అద్దెకి ఇస్తారా?" అని అడిగితే, "ఇస్తాము" అని చెప్పాడు.

సరిగ్గా అప్పుడు, కడుతున్న ఇంటి వెనక, 18వ ముఖ్య రస్తా వైపున ఉన్న, ఇంటి నుంచి ఒక 20-22 సంవత్సరాల వయసున్న అమ్మాయి వచ్చి, "అమ్మ కాఫీ ఇచ్చి రమ్మంది" అని తెలుగులో చెప్పి ఆయనకి కాఫీ ఇచ్చింది.

అప్పుడు ఆనందంగా అడిగాను తెలుగులో – "మీరు తెలుగువారా?" అని.

"అవును"

"ఈ ఇల్లు ఎప్పటికి తయారవుతుంది?"

"ఇది ఆగస్ట్ కదా! సెప్టెంబర్ 15కి తయారు అవచ్చు"

"అద్దె ఎంత? అడ్వాన్సు ఎంత?"

"అద్దె నెలకి 150. రెండు నెలల అద్దె అడ్వాన్సు"

నాకు జీతం నెలకి 600 రూపాయలు. కనక నేను, 60 రూపాయలు కట్టుకుంటే ఇన్స్టిట్యూట్ 90 ఇస్తుంది. కనక అద్దె నా తాహతుకి సరిగ్గా సరిపోయేదే!

ఇల్లు చూసాను. మొత్తం నాలుగు గదుల ముచ్చటైన చిన్న ఇల్లు. పబ్బం గడుస్తుంది. నాకు నచ్చింది.

"నేను ఫస్ట్‌న వచ్చి అడ్వాన్సు ఇస్తాను. మీరు మరెవరికి మాట ఇవ్వకండి"

"Money is word. You pay advance and fix it"

"నేను ఫస్ట్ లోపల అడ్వాన్సు ఇవ్వలేను. అంతవరకు ఉంచితే సంతోషిస్తాను. లేకపోతే ఇంకోటి అప్పుడే చూసుకుంటాను. మీకు మా తాతా ఇన్స్టిట్యూట్ వారిలా ప్రతినెలా ఇబ్బంది పెట్టకుండా అద్దె ఇచ్చే వాళ్ళు మల్లేశ్వరంలో మరొ కళ్ళు దొరకరు" అన్నాను.

"ఈ ఇంటి వెనకాతల, మా మరో ఇంట్లో మీ వాళ్ళే LVLN శర్మ అని ఒక రీసెర్చ్ స్కాలర్ ఉన్నారు... మీకు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

కమన శర్మ

బాపిస్టుల కోసం
బాపిస్టుల సహకారంతో
బాపిస్టు తయారించిన

# తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక

2014 అక్టోబరు-నవంబరు నుంచి 2015 ఆగస్టు వరకూ 'రచన' తొమ్మిది సంచికలను "బాపు ఉత్తర రచన" స్పెషల్‌గా వెలువరించడం జరిగింది.

ఈ ప్రత్యేక రచనలలో...

- అభిమానులకు, ఆత్మీయులకు బాపు రాసిన నవరసభరితమైన ఉత్తరాలున్నాయి.
- ఇంతవరకు ఎక్కడా కనిపించని బాపు రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలు కనిపిస్తాయి.
- అలనాటి మన బాపుని రమణీయంగా స్మరింపచేసే కబుర్లూ ఉన్నాయి.

ఈ సెట్ మీ లైబ్రరీలో ఉంటే బాపురమణ కొంచంగా మీతో ఉన్నట్టే!

ఇవి బాపు ఇస్టుల సహకారంతో తయారైన విశిష్ట సంచికలు!

ఈ నవరత్నమాలిక మొత్తం వెరసి 1388 పుటలు.

ఈ తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక కావల్సిన వారు ` 550/- పంపితే రిజిష్టరు పోస్టులో పంపుతాం.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"** payable at "Hyderabad" and sent to : 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

# చిత్రకళాస్రష్టకి అక్షరాంజలి

నేను ఎమెస్కో అధినేత ఎం.ఎన్.రావుగారి పెద్దల్లుడిని. వారి అమ్మాయి ప్రమీల నా జీవన సహచరిణి.

ఆమె చిన్నప్పటి నుంచీ పుస్తకాల మధ్య పుట్టి పెరిగింది. అందుకని పుస్తకాలంటే పిచ్చి ప్రేమ.

'పుస్తక ప్రపంచం' లోనూ, తక్కిన వారపత్రికల్లోనూ పుస్తకాభిమానుల లోకమే వేరు అని చూపించటానికి బాపు కార్టూన్లు తమాషాగా వేసేవారు – వాన కురుస్తుంటే, పుస్తకం గొడుగులా పట్టుకుని తడవకుండా వెళ్తున్నట్టూ, ఎండకి అందరికీ చెమట్లు కారుతుంటే, ఇతను మాత్రం బస్టాండులో స్థంభానికి ఆనుకుని చిద్విలాసంగా పుస్తకం చదువుకుంటూ ఉన్నట్టూ. మా ఆవిడని చూస్తే ఇవి ఎంత మాత్రం అతిశయోక్తులు కావని మీరు కూడా ఒప్పుకుంటారు.

ప్రమీలా పుస్తకాల పిచ్చి (నేను దాన్ని అభిమానం అంటాను) గురించి వాళ్ళ పుట్టింట్లో రకరకాల కథలు ఉన్నాయి. అందులో మచ్చుకి ఒకటి.

తన చిన్నప్పుడు వాళ్ళ మద్రాసులో టి నగరులో ఉండేవారు. ఆ ఇల్లు చాలా పెద్దది. కిందా, పైనా కూడా గదులు ఉన్నాయి. ఒకరోజు చుట్టాలెవరో వస్తే, ఇంటికి తాళం వేసుకుని, వాళ్ళ అమ్మగారు, లీలావతి, బయటకి వెళ్ళిపోయారు. దాదాపు రెండు గంటల తర్వాత ఇంటికి తిరిగి వచ్చి, బట్టలు మార్చుకోవటానికి పైకి వెళ్ళారు.

అక్కడ ఒక గదిలో పుస్తకంలో లీనమైపోయి పెద్దమ్మాయి కనబడిందట.

'అందేటే నువ్వు ఇంట్లోనే ఉన్నావా? తెలియనేలేదు. నిన్ను ఇంట్లో పెట్టి తాళం పెట్టి వెళ్ళిపోయానే' అని ఆవిడ బాధపడుతోందే కానీ, ప్రమీలకేం తెలియదు.

'బయటకి వెళ్ళారా, ఎప్పుడూ?' అని తీరిగ్గా అడిగింది.

పరీక్షల్లో కొత్త పుస్తకం రావుగారు ఇంటికి తెస్తే చాలు. అది చదివిగానీ పాఠ్యపుస్తకం చదివేది కాదు.

'ఎందుకు తెస్తారండీ' అని లీలావతిగారు గొడవ చేస్తే, 'అది చదివి బాగుందంటే కాని నాకు తృప్తిగా ఉండదు. ఖంగారు పడకు. అది అరగంటలో చదివేస్తుందిలే' అని సర్ది చెప్పేవారు.

అలాగే చదివేసేది. అంత త్వరగా చదివినా అఖండమైన జ్ఞాపక శక్తి.

మా ఆవిడ గురించి ఒక్క ముక్కలో చెప్పమంటే నేను ఇదే చెప్తాను. ఆవిడకి అఖండమైన జ్ఞాపక శక్తి.

ఒకసారి మా తోడల్లుడు చాటువులు కొన్ని మా





వెబ్‌సైట్‌లో పెడ్దామనుకుంటున్నానండీ అంటే అప్పటి కప్పుడు ఆశువుగా పది, పదిహేను చాటువులు చెప్పేసి, వెంటనే ఇంకొన్ని పుస్తకం చూసి రాసి ఇచ్చింది.

ఇంతకన్నా గొప్ప అనుభవమే మా మామగారు రావు గారు చెప్పేవారు.

రచయితలు/రచయిత్రులు ఇచ్చిన మాన్యుస్క్రిప్టులు చదివి దానికి రీడబిలిటీ ఉందో లేదో, ప్రచురణ చెయ్యచ్చో లేదో చూడటానికి ప్రమీలకి ఇస్తూ ఉండేవారుట. అలాంటి ఒక సందర్భంలో ఒక రచయిత మాన్యుస్క్రిప్టు చదివి 'ఇది ఫలాన పుస్తకానికి కాపీ' అందిట.

'అతను చాలా పెద్ద రచయిత, అలా జరిగే అవకాశం లేదు' అని రావుగారు, ఆయన ఎడిటర్ దబాయించారట.

రావుగారింట్లో పెద్ద లైబ్రరీ ఉండేది. ప్రమీల వెంటనే






ఆ లైబ్రరీలో తను అన్న ఆ పుస్తకం వెదికి పట్టుకుని చూపించింది.

వాళ్ళ ఆశ్చర్యానికి అవధులు లేవు!

**'చిత్రకళాస్రష్టకి అక్షరాంజలి'**

*గీత అంటే బాపు గీతలే!*

*రాత అంటే రమణ రాతలే!*

బాపు, రమణల సంయుక్త వర్ణచిత్రాలు ముద్దులొలికే రాధమ్మలూ, సీతమ్మలూ, గోపికలూ, అప్పుల అప్పారావులూ, రెండుజెళ్ళ సీతలూ, అల్లరుల బుడుగులూ, సీగానపెసూనాంబలూ. పెద్దరికం చాటు హుందా, దర్జా, అల్లరీ సమపాళ్ళలో కలగలిపిన బొమ్మలూ, చిలిపి గోపాలాలూ, జులాయి బాబాయిలూ, లావుపాటి పక్కింటి పిన్నిగార్లూ, వాళ్ళ ముగుళ్ళూ – ఎన్నో... ఎన్నెన్నో చోద్యాలు, చిత్రాలు, కంటికి కన్పించే చిన్న గీతల్లో ఎన్నెన్నో భావాలు, ఎన్నెన్నో సొబగులు... బాపు రమణల జంటా మీకిదే మా హ్యాట్సాఫ్! అర్ధనారీశ్వరుల్లా, మీ జంటను వేరు వేరుగా చూడటము ఎవరి తరమూగాదుగా! మీ అర్థభాగాలు, మీలో సగమైనా మీ అర్ధనారీశత్వాన్ని ఏకోన్ముఖంగా అంశీకరించిన ఆ ఇల్లాళ్ల అన్యోన్యత్వానికి హ్యాట్సాఫ్!

మీ ఈ పుట్టినరోజు, ఒక మైలురాయై, ఇంకెన్నెన్నో ఔన్నత్యాలూ, వసంతాలూ పంచుకోవాలని ఆశిస్తూ...

– ప్రమీలా చంద్రమోహన్

## చిరంజీవి ప్రసాదు — బాపు



**BAPU**

9(OLD 4) GREENWAYS RD EXTN, R.A.PURAM, CHENNAI - 600028.
PHONE-(044) 24951474. (EMAIL) bapu_ramana@vsnl.net

చిరంజీవి ప్రసాదు
నీవు పంపిన పుస్తకాలు కూడా ఎంత
అందంగా ఉన్నాయో చెప్పలేను.
మా చంద్రమౌళిగారికి నా నమస్కారములు
చెప్పగలరు.
సీతారాముల మన్ననలు మీ
కుటుంబాన్ని చల్లగా ఆనందంగా
ఆరోగ్యంగా ఉంచాలని దేవుని కోరుకుంటూ
కొనసాగుతూ
మీ అభిమానులు కృతజ్ఞతలతో
బాపు
20.12.08









వెంటనే ఆ మాన్యుస్క్రిప్టు తిప్పి పంపుతూ, ఈ పుస్తకం కూడా జత చేసి పంపారుట.

పెళ్లయి మా యింటికి వచ్చాక కూడా తన పుస్తకాల అభిమానం ఏ మాత్రం తగ్గలేదు. నాకూ బాపుగారన్నా, రావుగారన్నా అభిమానం ఉండటంతో నేనూ దోహదం చేసాను.

తన కోసమే 'ఏమెస్కో పాకెట్ బుక్స్' మొదలెట్టారని గర్వంగా చెప్పుకునేది.

పుస్తకాలకి రివ్యూ రాయటమే కాదు, బాపుగారికి ఆ పుస్తకాలు మొత్తం చదివే తీరిక ఉండేది కాదు కాబట్టి, ఆ పుస్తకాల్లోని కథని టూకీగా, అందులో ముఖ్యమైన సన్నివేశం కొట్టొచ్చినట్టుగా, రాసి పంపటం కూడా మా ప్రమీల వంతు.

ఏమెస్కో పుస్తకాలన్నిటికీ బాపుగారే బొమ్మలేసారన్నది జగమెరిగిన సత్యం. వాటిలో చాలా వాటికి ఇలా సంక్షిప్తంగా కథలు రాసి పంపింది మా ఆవిడ.

ఈ పుస్తకాలూ, రావుగారు డిస్ట్రిబ్యూట్ చేసిన అన్ని పుస్తకాలూ మా ఇంట్లో ఉన్నాయి.

నెలనెలా పుస్తకాలకి ఇంత సొమ్మని కేటాయించుకుని, నవోదయకి, విశాలాంధ్రకి కూడా రాసి తెప్పించుకునేది. మా గృహప్రవేశానికి కూడా పుస్తకాలే ఇప్పించుకుంది.

ఇలా మా దగ్గర పుస్తకాలు ఉన్నాయి అని నవోదయ రామ్మోహనరావుగారికి తెలుసు. బాపు ముఖచిత్రాలు కొన్ని ఆయన దగ్గర లేవు అని అనుకుంటున్నప్పుడు, రామ్మోహన రావుగారు మా పేరు చెపితే, బాపుగారే స్వయంగా ఫోను

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*





Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phone : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020